# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 54 | శనివారం | 19 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




2లో

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య

జేఎన్ ఎస్ నుంచి కలెక్టరేట్ వరకు 5కే రన్




# జర భద్రం

## నగరానికి విస్తరించిన బెట్టింగ్ భూతం

- చేతులు మారుతున్న రూ.కోట్లు
- డిజిటల్ పేమెంట్ ద్వారానే లావాదేవీలు
- పెడదోవపడుతున్న యువత
- ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలు

మీ ఇంట్లో కాలేజీకెళ్లే విద్యార్థులు, చదువు పూర్తైన యువకులు ఉన్నారా..? వారు స్మార్ట్‌ఫోన్లో మునిగిపోతున్నారా..? రాత్రి పొద్దుపోయేవరకు ఫోన్ విడిచిపెట్టడంలేదా..? అయితే ఆ ఫోన్ లో ఎలాంటి యాప్‌లు ఉన్నాయో ఒకసారి చెక్ చేయండి. లేదంటే మీరు ఆర్థికంగా నష్టపోయి కష్టాల్లో పడాల్సిందేనంటున్నారు పోలీసులు. ఇంతకాలం ప్రధాన నగరాలకే పరిమితమైన బెట్టింగ్ భూతం ఇప్పుడు మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించింది. సులభంగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో యువత ఈ బెట్టింగ్ వైపు ఆకర్షితులవుతున్నారు. ఇటీవల వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేటు ప్రాంతానికి చెందిన ఒక యువకుడు ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ లో ఉన్నత ఉద్యోగం చేస్తూనే బెట్టింగ్ కు బానిస కావడంతో రూ.10కోట్లకు పైగానే నష్టపోయిన సంఘటన జిల్లాను కుదిపేసింది. ఇంటికి ఆసరాగా నిలుస్తాడనుకున్న కుమారుడు ఉద్యోగం కోల్పోయి జైలు పాలు కావడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. ఇలాంటి పరిస్థితి మీ ఇంట్లో రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పేరెంట్స్ దేనని పోలీసులు హెచ్చరిస్తున్నారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



8లో

## నా టికెట్ ఎప్పుడో డిక్లేర్ అయింది

- ఎమ్మెల్యే రెడ్యానాయక్
- ముగిసిన మూడు నెలల తండాల విజిట్
- వరంగల్ వాయిస్‌తో ఎమ్మెల్యే చిట్ చాట్





8లో..

## రేపు ఉత్తమ ఫొటో గ్రాఫర్లకు సన్మానం

రవీంద్రభారతిలో మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రదానం

# జర భద్రం




**నగరానికి విస్తరించిన బెట్టింగ్ భూతం**
**చేతులు మారుతున్న రూ.కోట్లు**
**డిజిటల్ పేమెంట్ ద్వారానే లావాదేవీలు**
**పెడదోవపడుతున్న యువత**
**ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలు**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** శత కోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు క్రికెట్ బెట్టింగ్‌ను బుకీలు రకరకాల మార్గాల్లో నడిపిస్తున్నారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీ ఉపయోగించుకుని బెట్టింగ్ ద్వారా రోజూ రూ.కోట్లు చేతులు మారుస్తున్నారు. అయితే గతంలో మాదిరిగా నేరుగా క్యాష్ కాకుండా లావాదేవీలన్నీ డిజిటల్ పేమెంట్లలోనే జరుపుతున్నారు. దేశవాళి క్రికెట్ మ్యాచ్ లే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ క్రికెట్ పోటీలు జరిగినా బెట్టింగ్ ముగ్గురు ప్లేయర్లు..ఆరు వేల మంది యువకులు టార్గెట్ సాగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రోజూ సుమారు రూ. 2కోట్ల వరకు బెట్టింగ్ జరుగుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ భూతానికి లోనైన కొందరు ఆర్థికంగా చితికిపోయి అప్పులపాలు కావడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. బెట్టింగ్ ఒకప్పుడు ప్రధాన పట్టణాలకే పరిమితం అయ్యేది. అయితే ఇప్పుడు ఆండ్రాయిడ్ ఫోన్ల పుణ్యమా అని పల్లెలకు కూడా పాకింది. ఇంట్లో కూర్చుని టీవీ చూస్తూ బెట్టింగ్ ఆడే సదుపాయాలు ఉండడంతో ముఖ్యంగా యువత దీనికి బానిసలవుతున్నారు. ఒకప్పుడు చదువుకునే వ్యక్తులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ మహమ్మారి బారిన పడేవారు. అయితే ఇప్పుడు రోజువారి కూలీలు మొదలుకుని కొందరు మహిళలు కూడా బెట్టింగ్‌కు పాల్పడుతుండడం గమనార్హం.

### నగరంలోనూ పెరుగుతున్న కేసులు..

బెట్టింగ్ మాయలో పడి చిన్నాబిన్నమవుతున్న కుటుంబాల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. ఇందులో ఎక్కువగా యువతే భాగస్వామ్యం కావడం ఆందోళన కలిగిస్తోంది. చదివిన చదువుకు తగిన ఉద్యోగం లభించక కొందరైతే..ఈజీగా డబ్బులు సంపాదించవచ్చని మరికొందరు బెట్టింగ్ వైపు అడుగులు వేస్తున్నారు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉన్న యువకులు ప్రపంచమే తమ గుప్పిట్లో ఉన్నట్లు భావిస్తూ వ్యసనాలకు బానిసలవుతున్నారు. అందుకు తగ్గట్టుగానే ఎలాంటి పత్రాలు లేకుండానే పలు యాప్ ల ద్వారా రూ.లక్షల్లో రుణం లభించడంతో యువత ఈజీగా బెట్టింగ్ వైపు ఆకర్షితులు కావడానికి కారణంగా మారుతోంది. అండర్ రైల్వే గేటు ప్రాంతానికి చెందిన ఒక యువకుడు కష్టపడి చదువుకొని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ లో అసిస్టెంట్ మేనేజర్ స్థాయి ఉద్యోగం చేస్తూ క్రికెట్ బెట్టింగ్ కు బానిసయ్యాడు. నర్సంపేటలోని బ్యాంక్ లో ఉద్యోగం చేస్తున్న సదరు యువకుడు బ్యాంకు నుంచి తన ఖాతాకు రూ. 8.66కోట్లు బదిలీ చేసుకొని బెట్టింగ్ లో సర్వం కోల్పోయాడు. దీంతో బ్యాంక్ అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేయడంతో సదరు యువకుడి బాగోతం బయటపడింది. దీంతో అతడిని అరెస్టు చేసిన పోలీసులు జరిగిన నష్టంపై అంచనా వేస్తున్నారు. అంతకు ముందే తన తండ్రి పేరిట ఉన్న కొంత ఆస్తిని అమ్మి రూ. 1.50కోట్ల వరకు బెట్టింగ్ లో పెట్టి నష్టపోయినట్లు సమాచారం. అయితే చేతికి అందివచ్చిన కుమారుడు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటాడని భావించిన కుటుంబ సభ్యులకు నిరాశ మిగిలింది. జైలుపాలైన సదరు యువకుడిని ఉద్యోగం నుంచి తొలగించడంతోపాటు నష్టపోయిన సొమ్మును రాబట్టుకునేందుకు బ్యాంకు అధికారులు ప్రయత్నం చేస్తుండగా కన్న కొడుకు కటకటాలపాలు కావడంతో సదరు యువకుడి కుటుంబ సభ్యులు గొల్లున ఏడుస్తున్నారు. ఇలాంటి సంఘటనలు నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్నా పరువు పోతుందన్న నెపంతో తల్లి దండ్రుల పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కడంలేదు. వారు చేసిన అప్పులకు ఉన్న ఆస్తులు అమ్ముకొని రోడ్డు పాలవుతున్నారు. అయితే నగరంలో రోజు రోజుకూ పెరిగిపోతున్న ఆన్‌లైన్ బెట్టింగ్‌పై పోలీసు అధికారులు నిఘా పెట్టి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రోజూ రూ.కోట్లల్లో..

క్రికెట్ బెట్టింగ్ రోజు రోజుకూ స్వరూపం మార్చుకుంటుంది. ఒకప్పుడు బెట్టింగ్ ఆడాలంటే బుకీల ద్వారా తతంగం నడిచేది. బుకీతోనే సంప్రదింపులు జరిపి బెట్టింగ్ కాసేవారు. అయితే పోలీసుల నిఘా ఎక్కువగా కావడంతో బెట్టింగ్ మాఫియా రూటు మార్చింది. యాప్‌ల ద్వారా బెట్టింగ్ కొనసాగిస్తోంది. క్రికెట్ ఆడే రోజుల్లో నిర్వాహకులు, బుకీలు కొన్ని యాప్‌లను సృష్టించి వాటి ద్వారా తాపీగా ఆడుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గూగుల్‌లోకి వెళ్లి బుకీలు పంపిన లింకులను క్లిక్ చేసి వారి వివరాలు పొందుపరిస్తే బెట్టింగ్ ఆడుకోవచ్చు.

### కుప్పలు తెప్పలుగా యాప్‌లు

బెట్టింగ్ యాప్‌లు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. అయితే ఇవన్నీ ప్లేస్టోరులో ఉండకపోవడం గమనార్హం. కేవలం గూగుల్‌లోనే లభ్యమవుతాయి. వీటిలో కొన్ని బెట్టింగ్ యాప్‌లను పరిశీలిస్తే.. స్కై ఎక్స్ఛేంజ్, ఎబీబీ 247, లార్డ్స్ ఎక్స్ఛేంజ్, లోటాస్ బుక్ 247.. తదితర యాప్‌లు ఉన్నాయి. యాప్‌లో బెట్టింగ్ ఆడాలంటే తొలుత ఆ లింకును క్లిక్ చేసి మన వివరాలు పొందుపరుస్తూ లాగిన్ అవ్వాలి. యాప్ నిర్వాహకులు మనకు యూజర్, పాస్‌వర్డ్ పంపుతారు. మనం పాస్‌వర్డ్ చేంజ్ చేసుకోవచ్చు. వెంటనే మనం బెట్టింగ్ ఆడేందుకు మనం డబ్బులు డిపాజిట్ చేసేందుకు గాను డిజిటల్ పేమెంట్ కోసం కొన్ని అకౌంటు నెంబర్లు ఇస్తారు. డిజిటల్ పేమెంట్స్ యాప్ ద్వారా డిపాజిట్ చేయాల్సి ఉంది. మ్యాచ్‌లో గెలిచిన తరువాత మనం డబ్బు విత్‌డ్రా కోసం మన బ్యాంకు వివరాలను అందించాలి. ఇవన్నీ లాగిన్ కావడం పూర్తయితే యాప్‌లో మ్యాచ్ బెట్టింగ్ ఉంటుంది. ఏ జట్టుపై ఎంత బెట్టింగ్, ఏ బాల్‌కు ఎంత... క్రికెట్ పరిబాషలో ఈటింగ్, బెట్టింగ్ అనే పదాల ద్వారా బెట్టింగ్ తతంగం సాగుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

### సరదా కోసం బెట్టింగ్‌లోకి...

యాప్‌ల ద్వారా బెట్టింగ్ చాలా ఈజీగా ఉండడంతో సరదా కోసం కొంతమంది యువకులు బెట్టింగ్ కాస్తున్నారు. సరదా కోసమని సిగరెట్, మద్యం మొదలెట్టి దానికి ఎలా బానిసలవుతున్నారో.. అలాగే బెట్టింగ్ మోజులోపడి దానికి బలైపోతున్నారు. డబ్బు ఒకసారి గెలుచుకుంటే గంటల వ్యవధిలోనే లక్షాధికారులు కావాలన్న ఆశతో స్థోమత కంటే ఎక్కువ అప్పులు చేసి బెట్టింగ్ కాస్తున్నారు. ఓడిపోతే గంటల వ్యవధిలోనే వీరి పరిస్థితి తలకిందులవుతుంది. మీ పిల్లలు వాడుతున్న స్మార్ట్‌ఫోన్‌లను తల్లిదండ్రులు విధిగా తనిఖీ చేయాలని, బెట్టింగ్ యాప్‌లు ఉంటే వెంటనే తొలగించాలంటూ పోలీసులు సూచిస్తున్నారు. వారిపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలంటున్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య**
**జేఎన్ ఎస్ నుంచి కలెక్టరేట్ వరకు 5కే రన్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి.ప్రావీణ్య అన్నారు. శనివారం జేఎన్ఎస్ గ్రౌండ్ లో ఓటు హక్కు, ఓటరుగా నమోదుపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5కే రన్ ను నగరపాలక సంస్థ కమిషనర్ రిజవాన్ బాషా తో కలిసి వారు జెండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుంచి ఉదయం 6 గంటలకు ప్రారంభమమైన రన్ అంబేద్కర్ విగ్రహం, వరంగల్ కలెక్టరేట్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు సాగింది. ఓటు హక్కు ప్రాధాన్యం, 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వీవీప్యాట్స్ ఏర్పాటు చేసి ఓటు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవచ్చో అవగాహన కల్పించారు. ప్రధానంగా ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి.. ఓటింగ్ శాతం పెరగడానికి ఉపయోగపడేలా జిల్లా అధికారులు కృషి చేయాలని సూచించారు. 5కే రన్ లో ఉద్యోగులు, యువతీ యువకులు, కళాశాల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకొన్నారు. ప్రతి ఒక్కరూ నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను (ఐ ఓటు ఫర్ సూర్ ) అది నా బాధ్యత అని నిర్ణయించుకోవాలని కలెక్టర్లు సూచించారు. గతంలో తక్కువ ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, డీఆర్ డీఏ పీడీ శ్రీనివాస్ కుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీనివాసరావును అభినందించిన అధికారులు..

ఐ ఓట్ ఫర్ షూర్ పేరిట నిర్వహించిన ర్యాలీలో ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి కోడిమాల శ్రీనివాసరావు తన బృందంతో కలిసి ఓటర్ సింబల్ తో పాల్గొన్నారు. ఈ ఓటర్ సింబల్ అందరినీ ఆకర్షించింది. దీంతో కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, కమిషనర్ రిజ్వాన్, ఇతర ఉన్నతాధికారులు శ్రీనివాసరావును అభినందించారు. రానున్న ఎన్నికల్లో అర్హత కలిగిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ గా పేరు నమోదు చేసుకోవడంతో పాటు 100 శాతం ఓటు వేసే విధంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీనివాసరావు ప్రకటించారు.






## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆరోగ్యకరమైన భారతావని నిర్మాణమే లక్ష్యంగా పనిచచేయాలని, మంచి ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో ఉపకరిస్తాయని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. హనుమకొండ 7వ డివిజన్ లక్ష్మీపురంలో రికార్డు సేవా సంస్థ వారు నిర్వహించిన ఆరోగ్యంపై అవగాహన సదస్సు ప్రారంభించి మాట్లాడారు. సంస్థ సెంట్రల్ కోఆర్డినేటర్, మిల్లెట్ కుకింగ్ ఎక్స్పర్ట్స్ కుసుమ కవిత వండి తయారుచేసిన చిరుధాన్యాల ఆహార పదార్థాలను విచ్చేసిన మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజికవేత్త మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ జీవించినంత కాలం ఆరోగ్యకరంగా ఆనందంగా ఉండటానికి చిరుధాన్యాల ఆహార పదార్థాలను అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి కళ్యాణి, సౌమ్య జగదీష్ బాబు, భాగ్యలక్ష్మి, సంధ్య, లత, తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎంల నిరాహారా దీక్షలకు ఎల్ హెచ్ పీఎస్ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు బీమా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాల కావస్తున్న కూడా ఏఎన్ఎంలు గానీ, అంగన్వాడీలకు గాని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయలేదని, తెలంగాణ వస్తే బంగారు తెలంగాణ చేస్తా అన్న కేసీఆర్, కేవలం వాళ్ల కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నాడని విమర్శించారు. ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయకపోతే రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎంలతో ఐక్యంగా కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఏఎన్ఎంలకు పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఎల్ ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోతు శివవర్మ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి మంగీలాల్ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ జిల్లా నాయకులు విష నాయక్, సచిన్ నాయక్, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దీపం ప్రమిదల బహూకరణ



**వరంగల్ వాయిస్, కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల కేంద్రమైన కాటారంలో గల భక్తాంజనేయ స్వామి దేవాలయానికి రెండు ఇత్తడి దీపపు ప్రమిదలను గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గాదె రమేష్ జ్యోతి దంపతులు అందజేశారు. శనివారం ఆలయాన్ని సందర్శించి అర్చకులు నిఖిల్ శర్మకు ప్రమిదలను, లీటరు నువ్వుల నూనెను అందజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపం ప్రమిదలను బహుకరించిన దంపతులు గాదె రమేష్ జ్యోతి లను ఆలయ కమిటీ నిర్వాహకులు మద్ది నవీన్ కుమార్, చీర్ల శ్రవణ్ కుమార్, పులి అశోక్ కుమార్, బీరెల్లి అంజయ్య, మద్ది సూర్యనారాయణ, దోమల సత్యనారాయణ, గౌని జగదీష్, పెండ్యాల శ్రీరాములు, భట్టి రతన్ సింగ్, గైనీ రమేష్, రంజిత్, చిలువేరి రూపేష్, దోమల రాజబాబు, కొండి సతీష్, గౌని సుధాకర్, చీమల రాజు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభినందించారు.

# అర్హులను ఓటరు జాబితాలో చేర్చడమే లక్ష్యం

### కలెక్టర్ భవేష్ మిశ్రా



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో 5కె రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ 21ఆగస్టు నుంచి సెప్టెంబర్ 19 వరకు ఎవరైతే 18సంవత్సరాలు నిండి ఉన్నారో, వారిని ఓటర్ గా నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతో అవగాహనకోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే డిసెంబర్ లేదా జనవరి నెలలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎవరికైతే ఓటు హక్కు లేదో వారికి ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని అందరినీ ఇందులో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ మీ చుట్టుపక్కల వాళ్లకి, మీకు తెలిసిన వాళ్లను ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎవరైనా ఫిజికల్ గా పోలింగ్ స్టేషన్లకు వెళ్లి ఓటరు నమోదు చేసుకోనట్లయితే మీ మొబైల్ లో ఓటర్ స్లిప్ లైన్ అనే యాప్ ద్వారా కానీ వెబ్ సైట్ ద్వారా గాని ఓటర్ నమోదు చేసుకోవచ్చు అని అన్నారు. ఇందులో భాగంగా ఈనెల 26, 27న మీ ఏరియాలోని పోలింగ్ స్టేషన్ల లో బీఎల్ఏలు, అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో మొదటి శనివారం, ఆదివారాలు కూడా బీఎల్ఏలు, సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని, కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేవారు, మీ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులను కలిసి మీ పూర్తి వివరాలు అందించి ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఓటర్ గా నమోదు చేసుకోవడానికి ఎటువంటి గడువు అవకాశం మళ్లీరాదని, సెప్టెంబర్ 19 తర్వాత కొత్త ఓటర్ నమోదు ఉండదనీ కలెక్టర్ వివరించారు. కాబట్టి ఈ అవకాశాన్ని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో హాజరైన అధికారులకు, యువతీ, యువకులకు అందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రమాదేవి, జిల్లా అధికారులు, సింగరేణి అధికారులు, యువతి, యువకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులు విక్రయించాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను విక్రయించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వరంగల్ ఆధ్వర్యంలో మరిపెడ పట్టణంలో బ్యాంక్ ఎదురుగా బ్రాంచ్ ఫెర్టిలైజర్స్ షాపును మున్సిపల్ చైర్మన్ సింధూర కుమారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మాజీ ఓడీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మరిపెడ మండల ఫెర్టిలైజర్ సంఘం అధ్యక్షుడు ఉప్పల కృష్ణమూర్తి, కౌన్సిలర్స్, బానోత్ కిషన్ నాయక్, బాదావత్ హాతిరామ్ నాయక్, బయ్య భిక్షం, బీఆర్ఎస్ నాయకులు పానుగోతు వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, బొడ శ్రీను, కోటేష్, హుస్సేన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు లతీఫ్, దిగజేర్ల శ్రీనివాస్, 9వ వార్డు అధ్యక్షుడు రేఖ దర్గయ్య, తుమ్మ సత్యం పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

### తహసీల్దార్‌కు వినతిపత్రం



**వరంగల్ వాయిస్, రేగొండ:** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ రేగొండ మండల వర్కింగ్ జర్నలిస్టులు రేగొండ తహశీల్దార్ సత్యనారాయణ స్వామికి శనివారం వినతిపత్రం అందజేశారు. అక్రిడేషన్, నాన్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీని పట్ల తహశీల్దార్ సానుకూలంగా స్పందించారు. రేగొండ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు పల్నాటి రాజు, రమేష్, భిక్షపతి, ఆనంద్, కమలాకర్, మధు, రాకేష్, రాజు, రణధీర్, బోయిని రాజు, మార్త రాజు, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ పరిధిలో కబ్జారాయుళ్ల ఏరివేత షురూ..

### పీడీ యాక్ట్ నమోదుకు శ్రీకారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సామాన్య ప్రజలు పొదుపు చేసుకొని కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలతో పాటు ఉద్యోగ రీత్యా విదేశాల్లో ఉన్న వ్యక్తులకు చెందిన స్థలాలపై కన్నేసి మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, వారి స్థలాలను కబ్జాలకు పాల్పడుతున్న భూ భూకబ్జారాయుళ్ల ఆగడాలను కట్టడి చేసే కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి భూ కబ్జారాయుళ్ల పై ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ కమిషనర్ మరో అడుగు ముందుకేసి భూ కబ్జారాయుళ్లపై పీడీ యాక్ట్ నమోదుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే నకిలీ జీపీఏలతో భూ కబ్జాలకు పాల్పడమే కాకుండా తప్పుడు పత్రాలతో బ్యాంక్ రుణాలను పొందిన భూ కబ్జారాయుడిపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను కేయూసీ ఇన్ స్పెక్టర్ అబ్బయ్య పీడీ యాక్ట్ ఉత్తర్వులను నిందితుడికి చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో అందజేశారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ గోపాల్ పూర్ ప్రాంతానికి చెందిన వలబోజు కేదారేశ్వర్ (38), సివిల్ ఇంజినీరింగ్ చేసి తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో అవసరమైన వారికి బ్యాంక్ రుణాలకు కావాల్సిన పత్రాలను తయారు చేసి అందజేసేవారు. ఇదే సమయంలో విదేశాల్లో ఉండే వ్యక్తులకు సంబంధించిన స్థలాలకు జీపీఏ పత్రాలను తయారు చేసేవాడు. ఈ అనుభవంతో నిందితుడు కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఖాళీ స్థలాలపై నజర్ వేసి వాటిపై నకిలీ జీపీఏలను సృష్టించి స్థలలాను కబ్జా చేసి అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తూ, రాజీ అయితే స్థల అసలు యాజమానుల నుంచి లక్షల్లో డబ్బులు గుంజేవాడు. అంతే కాకుండా నిందితుడు తయారు చేసిన నకిలీ జీపీఏ పత్రాలతో పాటు బ్యాంక్ రుణాలకు అవసరమైన తప్పుడు పత్రాలను బ్యాంక్ కు అందజేసి పెద్ద మొత్తం బ్యాంక్ రుణాలు పొందాడు. ఈ కబ్జారాయుడిపై ఫిర్యాదులు రావడంతో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, కేయూసీ పోలీసులు జరిపిన విచారణ లో నిందితుడు పాల్పడుతున్న భూ కబ్జాల తీరు వెలుగులోకి రావడంతో పాటు నిందితుడిపై కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు కేసులు నమోదు కావడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని. ఇకపై ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న, వారిని మోసం చేసిన సహించేది లేదని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ కబ్జారాయుళ్లను హెచ్చరించారు.

# చల్లా నీ మాయమాటలు ఇక చెల్లవు

## దళితులు అంటే అలుసెందుకు

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** ఓటుకు పదివేలు ఇచ్చిన నిన్ను ఓడించడం ఖాయం ధర్మారెడ్డి అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురు భిక్షపతి శపథం చేశారు. పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులంటే నీకెందుకు అంత అలసు అని, ఏ దళిత బిడ్డకైనా నీవు షేక్ హ్యాండ్ ఇచ్చిన ఫొటో ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికలకు దళిత ఓట్లు కావాలి కానీ, వారి ఫంక్షన్లకు వెళ్లడం నీకు అసహ్యం, వారితో మాట్లాడడం నీకు ఇష్టం ఉండదు, అలాంటి వారి ఓట్లు నీకెందుకని అన్నారు. నామీద అవాకులు చేవాకులు విసురుతున్న నీకు ఆ అవసరం రాదని, నీవు నియోజకవర్గంలో లేకుండా చేయడమే నా ధ్యేయమని అన్నారు. నీ దుష్ట పరిపాలనను పరకాల ప్రాంతం నుంచి దూరం చేసేందుకే నేను ఆ యమధర్మరాజు నుంచి ఆజ్ఞ తీసుకొని వచ్చానని, నిన్ను ఓడించడం ఖాయమని హెచ్చరించారు. నా రాజకీయ అనుభవంలో ఎంతోమంది రాజకీయ నాయకులను చూశానని నీ అంత స్వార్థపరుడు ఇప్పటివరకు పరకాల నియోజకవర్గంలో లేడని నీ స్వార్థ రాజకీయాలకు ఎంతోమంది యువతీ, యువకులను, దళితులను, బీసీ బిడ్డలను బలి చేస్తున్నావని వారందరూ నీ కపట రాజకీయాలు చూసి నిన్ను బొంద పెట్టేందుకు సిద్ధమయ్యారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్ ,పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆకుల రాంబాబు, సీనియర్ నాయకుడు కానుగుల గోపీనాథ్, ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, బొచ్చు వరప్రసాద్, బొచ్చు సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 33వ డివిజన్ లోన మొన్నటి భారీ వర్షాలలో ఇళ్లల్లోకి నీరు వచ్చిన వారికి పేదల పక్షపాతి అయిన కలువ హరి నారాయణ దాతృత్వంతో బీజేపీ వరంగల్ తూర్పు కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా సహాయంతో పేదలకు నిత్యావస సరుకులు పంపిణీ చేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు రాజు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జిలకర వీరస్వామి ఆధ్వర్యంలో 30 మంది పేదలకు ఇంటికి 5 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాదాసు రాజు మాట్లాడుతూ పేదలకు అండగా బీజేపీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని అన్నారు. నీట మునిగిన వారందరికీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సాకరాశి కుంట, బీఆర్ నగర్, రామన్నపేట, శివనగర్, పేదలకు సహాయ సహకారాలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోలకోట్ల రవి, పట్ల సాగర్, కలువల రాహుల్, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

## డ్రైనేజీని శుభ్రం చేయించిన కార్పొరేటర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 40వ డివిజన్ లోని చెట్లోల్ల గడ్డ వద్ద మురుగునీరు వెళ్లే డ్రైనేజీ గత నాలుగు మాసాల నుంచి మురుగుకాలువ మూసుకుపోయినందున డ్రైనేజీ నీరంతా ప్రధాన రోడ్డుపై ప్రవహిస్తుందని స్థానికులు డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే సంబంధిత అధికారులకు ఆయన తెలియజేయడంతో వారు స్పందించి స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్స్ తో డ్రిల్లింగ్ చేయించారు. దీనివల్ల డ్రైనేజీ అంతా మట్టితో చెత్తాచెదారంతో నిండి ఉన్నందున సానిటరీ కార్మికులు కాలువను శుభ్రం చేశారు. త్వరలోనే పూర్తిస్థాయిలో డ్రైనేజీ నిర్మాణం స్మార్ట్ సిటీ నిధులతో జరుగుతుందన్నారు. ఇంజినీర్లు శ్రీనివాస్, రామినేని గోపాల్, వందన్, కుండె రాజు, లైన్ మెన్ కరుణాకర్, జవాన్ ప్రశాంత్, పోతు మల్లయ్యలు ఉన్నారు.

## యాచకులకు అన్నదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని 20వ డివిజన్ కాశిబుగ్గకు చెందిన ఆడెపు రమేష్ లలితల కుమార్తె కీర్తిశేషులు ఆడెపు మౌనిక పుట్టినరోజు సందర్భంగా భద్రకాళి దేవాలయం వద్ద ఉన్న యాచకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అరుణ్, ఆడెపు సతీష్, బొల్లు కార్తీక్, ఆడెపు సతీష్ పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై దాడి సరికాదు

### కారకులను ఉద్యోగం నుంచి తొలగించాలి



**వరంగల్ వాయిస్, కురవి :** గిరిజన మహిళపై విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి దాడి చేసిన పోలీసులను ఉద్యోగం నుంచి తొలగిచాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు కిషన్ నాయక్ అన్నారు. కురవి మండలంలో ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం గిరిజన సంఘం కురవి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు బానోత్ దేవా నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నాయకుడు కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం రోజు ఎల్బీ నగర్ చౌరస్తాలో బస్సు కోసం నిలబడ్డ గిరిజన మహి,ళా నంది హిల్స్ లో నివాసం ఉంటున్న వడ్త్యా లక్ష్మిని ఎల్ బీ నగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకొని పోయారు. రాత్రంతా స్టేషన్ లోనే ఉంచి ఆమె వద్ద ఉన్న డబ్బులు, సొమ్మును గుంజుకొని, ఆమె పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి విపరీతంగా కొట్టారు. తన కూతురు పెళ్లి ఉందని పెళ్లి పత్రిక చూపించిన వినకుండా గిరిజన మహిళను కొట్టి హింసించడాన్ని తెలంగాణ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బాధ్యులైన ఇద్దరు పోలీసులను ఉద్యోగం నుంచి తొలగించాలని, వాళ్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బాధితురాలికి నష్ట పరిహారంగా ఎక్స్ గ్రేషియా రూ.50లక్షలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బానోత్ కిషన్ నాయక్, రాజా నాయక్, హనుమాన్ నాయక్, మంగీలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యూబ్లడ్ యాప్ ప్రాముఖ్యత గొప్పది

### హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం వరంగల్ కలెక్టరేట్ లో ఓటర్ల అవగాహన కోసం నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో చిలువేరు శంకర్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా వరంగల్ ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించబడుతున్న నోబుల్ సర్వీస్ యూబ్లడ్ యాప్ ప్రాముఖ్యతపై హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ కలెక్టర్ పి ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజవ్వాన్ బాషా, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఆర్గనైజేషన్ బృందం అద్భుతంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా యూబ్లడ్ యాప్ సృష్టికర్త డా.జగదీశ్ బాబు యలమంచిలిని ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుపయోగంగా జర్నలిస్టుల ఇండ్లు

### అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన వైనం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయం పక్కన తొర్రూరు పట్టణ, మండల ప్రాంతాలలో పని చేస్తున్న జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. తదనంతరం ఆ స్థలాలకు ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో లబ్ధి పొంది ఇల్లులు నిర్మించుకొని వాటిని వృధాగా వదిలి వేశారు. ఆ ఇండ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయని, అదేవిధంగా కంప ఇతరత్రా వ్యర్థ పదార్థాలతో ఇండ్లు అసౌకర్యాలకు నిలయంగా ఉన్నాయి. ఇందిరమ్మ ఇల్లు పథకంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని పొంది నిర్మాణాన్ని చేపట్టి ఆ ఇండ్లలో నివాసం ఉండకపోవడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయిందని పలువురు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ హయాంలో ఇంటి స్థలాలు పొందిన జర్నలిస్టులు ఈ ప్రభుత్వ హయాంలో కూడా ఇంటి స్థలాలు లేదా డబుల్ బెడ్ రూమ్ లలో లబ్ధి పొందారని ఆరోపిస్తున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గతంలో ఇంటి స్థలాలు పొంది ఇండ్లు నిర్మించుకున్న జర్నలిస్టులను గుర్తించి లబ్ధి జాబితా నుంచి వారి పేర్లను తొలగించి లబ్ధి పొందని నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్రూమ్ మంజూరు చేయాలని కోరుతున్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇండ్లు నిర్మించుకొని నిరుపయోగంగా ఉన్న ఇండ్లను నిరుపేదలకు లేదా నిజమైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు మంజూరు చేయాలని పలువురు కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇండ్ల కేటాయింపులో నిరుపేదలను గుర్తించాలి

### సీపీఎం మండల నేత సైదులు



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అర్హులైన నిరుపేదలను అందేలా అధికారులు చొరవ చూపాలని సీపీఎం మండల నాయకుడు ఇసంపెల్లి సైదులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు అదికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు పూర్తి స్థాయిలో పక్కా గృహాలు పేదలకు అందించడంలో విఫలం చెందారన్నారు. పరిమితులు లేకుండా అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



**వరంగల్ వాయిస్, కాజీపేట :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోచంపల్లి, కాజీపేట, హనుమకొండలో జరిగిన తల్లితండ్రులు సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ హయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ఐ. వేదాంతచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలిపారు. సమాజ భాగస్వామ్యం ఉంటేనే విద్యార్థుల ప్రగతి మరింత మెరుగుపడుతుందన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు ప్రతి నెల 3వ శనివారం జరిగే తల్లితండ్రులు సమావేశానికి హాజరై విద్యార్థుల ప్రగతి గురించి ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు. కమ్యూనిటీ మొబైలషన్ అధికారిణి రాధ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాంతో పాటు, ఈ సంవత్సరం నుంచి వర్క్ బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు.

### పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ..

జీపీఎస్ పోచంపల్లి పాఠశాలకు "మై కంప్యూటర్ "యజమాని నరేష్ రూ.40,000 విలువైన కంప్యూటర్ ను డీఈఓ అబ్దుల్ హయ్ చేతుల మీదుగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులతో పాటు ఉపాధ్యాయులు ఎండీ సలీం, శశిధర్ రెడ్డి, రేష్మ, లావణ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**వరంగల్ వాయిస్, పరకాల :** దేశాన్ని, రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పరిపాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని, సంక్షేమాన్ని పట్టించుకోలేదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 592రైతులకు గాను రూ.44లక్షల 50వేలకు పైగా విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని దుయ్యబట్టారు.వైద్యాన్ని, విద్యను



ప్రజల ముంగిట్లోకి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి వారి అభ్యున్నతికి పథకాలు అమలు చేస్తున్నది ఒక్క తెలంగాణనేనని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మున్సిపల్ అధికారులు కలిసి గ్రామంలో పలు కాలనీలలో పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన కుటుంబాలను కలిసి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.
అభివృద్ధి పనులకు ప్రజల సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మున్సిపల్ అధికారులు, బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### యాదవుల మద్దతు బీఆర్ఎస్ కే..

గొర్రెకుంటక గ్రామంలో 200 యాదవ కుటుంబాలు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి రెడ్డి సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేస్తూ బీఆర్ఎస్లో చేరారు.



వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### వ్యవసాయ మార్కెట్ యార్డ్ సందర్శన..

వరంగల్ వాయిస్, పరకాల : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన రూ.84లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.15 లక్షలతో టాయిలెట్స్ బ్లాక్స్, రూ.26 లక్షలతో 40వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, రూ.73 లక్షలతో మార్కెట్ యార్డ్ చుట్టూ నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఓటు హక్కు వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ నమోదుపై వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మరిపెడ పట్టణంలో ఓటు ప్రాముఖ్యతను తెలుపుతూ శనివారం 5కే రన్ నిర్వహించారు. 5కే రన్ ను అడిషనల్ కలెక్టర్ డేవిడ్, తొర్రూరు డీఎస్ తో కలసి బెలూన్లను గాలిలోకి వదిలి ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి కార్గిల్ సెంటర్ మీదుగా సూర్యాపేట రోడ్డు, దంతాలపల్లి రోడ్డు జంక్షన్ల వరకు 5కే రన్ నిర్వహించారు. యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా కొత్తగా ఓటును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన ఆయుధమని చెప్పారు. మంచి అభ్యర్థులను ఎంపిక చేసుకుని ఓటు హక్కుతో ఎన్నుకోవాలన్నారు. ప్రలోభాలకు లొంగకూడదన్నారు. ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. 5కే రన్లో గెలుపొందిన యువకుల కు బహుమతులు అందజేశారు. ఈమరిపెడ తాహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ ధన్ సింగ్, మున్సిపల్ చైర్మన్ రాజు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు ఉన్నారు.

# కేసీఆర్ పాలనలో మహిళలకు రక్షణ కరువు



**వరంగల్ వాయిస్. ఆత్మకూరు :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని చెప్పడానికి హైదరాబాదు ఎల్బీనగర్ పోలీసులు ఒక గిరిజన మహిళను రోడ్డు మీద నిలబడితే స్టేషన్ కు తీసుకపోయి లక్ష్మిని కొట్టిన సంఘటనే నిదర్శనమని బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అన్నారు. ఒక గిరిజన మహిళ అని చూడకుండా కొట్టిన పోలీసులును ఉద్యోగం నుంచి తొలగించి, చట్ట ప్రకారం వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. మానవ హక్కుల సంఘం కలగజేసుకుని విచారణ చేపట్టాలన్నారు. లిక్కర్ కేసులో కేసీఆర్ కూతురు విచారణ నిమిత్తం ఢిల్లీకి పోతేనే బీఆర్ఎస్ నాయకులు మంత్రులు విమానం ఎక్కి ఢిల్లీకి పోయారు, ఇంత సంఘటన జరిగినా కనీసం స్పందించే మంత్రులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఘటనపై నైతిక విలువ ఉంటే హోం మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ పి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, మండల ఉపాధ్యక్షుడు గట్టు వేణు, ఓబీసీ మండల అధ్యక్షుడు వెళిదే సదానందం. బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల కార్యదర్శి బయ్య పైడి, వజ్ర రవికుమార్ పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఫొటో కెమెరా సృష్టికర్త డాగురే స్ఫూర్తితో నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ఫొటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్ అన్నారు. మరిపెడ మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరిపెడ పట్టణంలోని గెస్ట్ హౌస్ లో మండల కమిటీ సభ్యులు పాల్గొని ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాక్వెస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి బాదావత్ భద్రు, కోశాధికారి జాటోతు నరేష్, మాజీ అధ్యక్షుడు లింగన్న, గంధం నర్సయ్య, పగిళ్ళ శ్రీను,హెచ్ డీ రవి, మధు, రేఖ రమేష్ , దశరథ, సాయి, జగన్, ఉమేష్, గణేష్ పాల్గొన్నారు.

# ధరణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగరాజు



**వరంగల్ వాయిస్, పరకాల :** ధరణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హనుమకొండ జిల్లా పరకాల మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో ధరణి టెక్నికల్ స్టాఫ్ గా పని చేస్తున్న నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనను నమ్మి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు సంఘం గౌరవ అధ్యక్షుడు రూప్ సింగ్ కు, రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తంకు, కోశాధికారి హిమేష్ కుమార్‌కు, ధరణి ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

## ఎమ్మెల్యే అరూరి రమేష్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో హనుమకొండ జిల్లా పరిధిలోని 164మంది లబ్ధిదారులకు రూ.1కోటి 64లక్షల విలువ గల చెక్కులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, అందులో భాగంగానే 100శాతం సబ్సిడీతో రూ.1లక్ష రుణాలను అందించేందుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. మైనారిటీ విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు, ఉద్యోగ కల్పనలో ప్రత్యేక రిజర్వేషన్



కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 41 మందికి 100శాతం సబ్సిడీతో లక్ష రూపాయల చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. లక్ష రూపాయల సబ్సిడీ రుణాలు అందుకున్న లబ్ధిదారులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ సునీత, జడ్పీటీసీ సునీత, కార్పొరేటర్లు డా.ఇండ్ల నాగేశ్వర రావు, సిరంగి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** కాశిబుగ్గ జంక్షన్ లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మాజీ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలను కాశిబుగ్గ జంక్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ డెలిగేట్ నల్గొండ రమేష్ కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. 19వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రాజేష్ మారేడు నరసయ్య, కొమ్ముల సందీప్, బొట్ల ప్రసాద్, చిట్టి మల్ల శ్రీనివాస్, కుసుమ సతీష్, కుసుమ ఉమేష్, ఎండీ ఖలీల్, శేషు, యేసు, నీలం మధుసూదన్, సిరిమల్లె చిన్నమల్లు, నూతన బాబు, అరుణ్, జే.పీ చారి, కోమాకుల కుమారస్వామి, సదానందం, గాలి అనిల్, మహేష్, దేవేందర్, ఆఫీస్ ఖాన్, వరంగల్ తూర్పు నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కొండా అభిమానులు పాల్గొన్నారు.

### కొండా సురేఖకు సన్మానం..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా రాంనగర్ లోని వారి నివాసంలో కొండా సురేఖను టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ శాలువాతో సన్మానించి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద, కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, జంగం ప్రభాకర్, నర్మెట్ట చిన్నగుండం సురేందర్, కొగిల యాకూబ్, పోలేపాక శ్రీధర్, పొన్నాల సంపత్, పోలేపాక కన్నయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నూతన హెచ్ఎంకు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** జీహెచ్ఎస్ చార్ బౌళి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పీటీఎం సమావేశంలో నూతనంగా హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించిన ఏ.నర్సింగరావును తల్లిదండ్రులు సన్మానించారు. స్టాఫ్ సెక్రెటరీ బండారి గంగాధర్ తిలక్, ఇతర ఉపాధ్యాయులు పి.అశోక్ హరికృష్ణ, రమేష్, శ్రీనివాస్, కవిత, నీరజ, లక్ష్మి, పద్మ మొదలైన ఉపాధ్యాయులు తరగతుల వారీగా తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థుల హాజరు, ప్రగతి, ప్రవర్తన, పాఠశాల అభివృద్ధి, ఇతర అంశాలను వివరించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైంది

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత విలువైనదని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాల యువత ఓటు హక్కు పొందేందుకు గాను వారిలో స్ఫూర్తిని నింపేందుకు చేపట్టిన 5కే రన్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఆయుధమని, ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్య భూమికను పోషిస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతి, యువకులు ఓటును నమోదు చేసుకొని ఓటు హక్కు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. ఎన్నికలలో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకునేందుకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వృధా కారాదన్నారు. ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5కె రన్ లో పాల్గొన్న యువతను ఉద్దేశించి ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉన్నందున 18 సంవత్సరాల వయసు కలిగిన యువత ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జూనియర్ కళాశాల వద్ద ప్రారంభమైన 5కె రన్ ఇందిరా గాంధీ స్టాచ్యూ నుంచి బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ నుంచి వ్యవసాయ మార్కెట్ జంక్షన్ వద్దకు అక్కడి నుంచి జూనియర్ కళాశాల వద్దకు కొనసాగింది. ఇందులో పాల్గొన్న యువతకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.10, రూ.6, రూ. 4 వేలు బాలుర, బాలికల విభాగాల నుంచి ముగ్గురు చొప్పున ఎంపిక చేసి కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల వయసు నిండిన యువతకు ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఆర్డీఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్ కే ప్రసన్న రాణి, జిల్లా అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై పోలీసుల దాడి అమానుషం

## లంబాడీ హక్కుల పోరాట సమితి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా కేంద్రంలో స్థానిక హరిత కాకతీయలో లంబాడీ హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్నాయక్, ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ సునీల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులే, స్వతంత్ర దినోత్సవం నాడు హైదరాబాద్ లోని ఎల్ బీనగర్ లో ఒక గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలు పెట్టారని, వారిని తక్షణమే సస్పెండ్ చేసి జైలు పంపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోత్ ప్రవీణ్ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా వెంకట్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు భూక్యా శ్రీనివాస్ నాయక్ నాయక్, ఎల్ హెచ్ పీఎస్ జిల్లా నాయకులు బానోత్ శోభన్ నాయక్, గుగులోత్ రాము నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** స్టేషన్ ఘనపూర్ లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మాదిరెడ్డి ధర్మారెడ్డి అధ్యక్షతన శనివారం తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జి పుట్ట రజనీకాంత్, తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముంజ వెంకట్రాజ్యం గౌడ్ హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జి మోహన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని ఎల్లయ్య గౌడ్, జిల్లా నాయకులు కలకోట రమేష్, సీనియర్ నాయకులు బొడ్డు సిద్ధిరాములు పాల్గొన్నారు.

# భుజాలపై ఐపీఎస్ స్టార్ల అలంకరణ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఐపీఎస్ హోదా పొందిన క్రైమ్స్ డీసీపీ దాసరి మురళిధర్ భుజాలపై ప్రభుత్వం జారీ చేసిన ఐపీఎస్ అక్షరాలను రాష్ట్ర డీజీజీ అంజనీ కుమార్ శనివారం అలంకరించారు. హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయములో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల ఐపీఎస్ హోదా పొందిన డీసీపీ స్థాయి అధికారులకు ఐపీఎస్ అక్షరాలను అలంకరించారు. ఈ సందర్భంగా క్రైమ్ డీసీపీ మురళీధర్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తో పాటు డీసీపీలు, ఇతర పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

# గొడుగులు పంపిణీ చేసిన రాజనాల శ్రీహరి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని స్టేషన్ రోడ్, పోస్టాఫీస్, చౌరస్తా జేపీఎన్ రోడ్డు, చౌరస్తాలలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల సందర్భంగా రోడ్డు మీద తమ కుటుంబాల అవసరాల కోసం వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులను చూసి చలించిపోయి తన వంతు సహాయంగా మంత్రి కేటీఆర్ పేర్లతో కూడిన గొడుగులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజనాల శ్రీహరి చిరు వ్యాపారస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, అభిలాష్, కార్తీక్, శ్రవణ్, సంజయ్, మటువాడ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి గాయాలు

**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఆముదాలపల్లి తిరుపతి గౌడ్ (54)శనివారం ఉదయం తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా చెట్టు పై నుంచి జారి కింద పడడంతో కుడి చెయ్యి, కుడి కాలు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. తోటి గీత కార్మికులు తిరుపతి గౌడ్ ను చూసి వెంటనే పరకాల ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. వృత్తిలో భాగంగా కిందపడిన గీత కార్మికుడికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గౌడ సంఘ నాయకులు అముదాలపల్లి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ అముదాలపల్లి అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట, ధర్మ తండా, బొజెర్వ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను శనివారం ఎలక్షన్ సెక్టోరియల్ అధికారిణి కొక్కొండ రజిని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ 8పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో కరెంట్ సౌకర్యం, ర్యాంప్, పోలింగ్ గది తదితర సదుపాయాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కె.ఎల్లయ్య, ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాపమ్మ, అనిల్ కుమార్, ఆరోగ్య శౌరీలు, రాయన్న, రవి, కుమారస్వామి, సాంబయ్య, వీరన్న, శ్రీనివాస్, రమేష్, అంగన్వాడీ టీచర్లు పుష్పలత, కవిత, సీఆర్పీలు సంపత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కొమ్మూరి ప్రమాణ స్వీకారం

## వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు



**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. అంతకు ముందు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి జనగామ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో విస్తృతంగా పర్యటించి మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు, మూడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలో చెన్నారావుపేట మండల ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 184వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాల అలంకరించి, జెండా అవతరణ అనంతరం కేక్ కటింగ్ చేసుకొని వేడుకలను నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో మండల బాధ్యుడు దొంతి సతీష్ గౌడ్ పతాక ఆవిష్కరణ చేసి, అనంతరం మాట్లాడుతూ ఫొటోగ్రఫీ వృత్తిలో భాగంగా ఫొటోగ్రాఫర్లందరూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, డిజిటల్ యుగంలో ఫొటోగ్రఫీ రంగం అతలాకుతులమవుతుందని ప్రభుత్వం ఫొటోగ్రాఫర్లకు గుర్తింపునిచ్చి ఫొటోగ్రఫీకి సంబంధించిన కెమెరాలు, కంప్యూటర్లు, ప్రింటర్లు కొనుక్కోవడానికి ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. మండల కమిటీ సభ్యులందరూ ప్రతి సంవత్సరం సీనియర్ ఫొటోగ్రాఫర్లను సత్కరించే సాంప్రదాయంలో భాగంగా సీనియర్ ఫొటోగ్రాఫర్ దొంతి సతీష్ గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ బాధ్యులు దొంతి సంతోష్ గౌడ్, మండ కార్తీక్, మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ బాధ్యులు పుట్టరాజు, మంద రమేష్, రామగిరి లక్ష్మణ్, ఇస్లావత్ గోపి, పోలురాజు, భాష బోయిన మహేష్, చిర్ర చంద్రశేఖర్, తడుక రాజు గౌడ్, అనుమండ్ల రమేష్, గుడివాడ రాజు, జన్ను దేవేందర్, అన్న రాజు, మరుపాల అశోక్, పులి ప్రణయ్, ప్రశాంత్, అమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రముఖి-2కి హైలెట్ కానున్న కీరవాణి మ్యూజిక్



ఆర్.ఆర్.ఆర్ చిత్రంతో ఆస్కార్‌ని తొలిసారి భారతదేశానికి అందించిన ఘనత రాజమౌళి టీమ్ కి దక్కింది. రాజమౌళి-ఎం.ఎం.కీరవాణి ఇతర టీమ్ సభ్యుల కృషి ఫలితమిది. వారి ప్రతిభ ఎంతో గొప్పది. ఆస్కార్ ని తెలుగు లోగిళ్లలోకి తెచ్చిన 'నాటు నాటు.. పాటకు కర్తలుగా కీరవాణి-చంద్రబోస్ వంటి వారి కృషి ఎంతో ప్రత్యేకమైనది. నాటు నాటుతో సంగీత దర్శకుడిగా ఎం.ఎం.కీరవాణి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోయింది. మాస్ బీట్ తో ప్రపంచ ప్రేక్షకుల హృదయలను తాకారు. కారణం ఏదైనా కానీ స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ తర్వాత కంగన ఇప్పుడు ఎం.ఎం.కీరవాణితో కలిసి పని చేసే అరుదైన అవకాశాన్ని అదృష్టాన్ని దక్కించుకుంది. పి.వాసు తెరకెక్కిస్తున్న చంద్రముఖి 2లో కంగన టైటిల్ పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ కి చక్కని ప్రశంసలు దక్కాయి. ఇక చంద్రముఖి 2 భారతదేశంలో అతిపెద్ద విడుదలలలో ఒకటిగా ఉండబోతోంది. వినాయక చతుర్థి సందర్భంగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ చిత్రం నుండి మొదటి సింగిల్ ట్రాక్ కొన్ని రోజుల క్రితం విడుదలై ఆకట్టుకుంది. మెలోడియస్ సాంగ్ కి కీరవాణి పనితనం ప్రధాన అస్సెట్ గా నిలుస్తోంది అనడంలో సందేహం లేదు. ఆసక్తికరంగా కీరవాణి ఈ చిత్రానికి పనిచేయడం అరుదైన ఘనతగా టీమ్ భావిస్తున్నట్టే ఉంది. ఇప్పుడు ఆస్కార్ గ్రహీత అయిన కీరవాణి 'చంద్రముఖి 2' కోసం ఏకంగా 10 పాటలకు స్వరాలు అందిస్తున్నారు. ఇంతకుముందే కీరవాణి స్వయంగా ఒక ట్వీట్ వేసారు.'చంద్రముఖి 2కి చివరి పని దినం. పి. వాసు సర్.. లైకాతో ఇది ఒక మరపురాని ప్రయాణం. ఒక పాట విడుదలైంది. మిగిలిన 9 పాటలను విడుదల చేయడానికి ఎదురుచూస్తున్నాను!' అని కీరవాణి వ్యాఖ్యను జోడించారు. బాహుబలి-బాహుబలి2-ఆర్.ఆర్.ఆర్ -ఈగ సహా ఇతర సినిమాలకు అద్భుత సంగీతం అందించారు. అందుకే ఇప్పుడు చంద్రముఖి 2 విషయంలోను కీరవాణి తనదైన మార్క్ చూపిస్తారని అభిమానులు భావిస్తున్నారు. ఖ. వాసు దర్శకత్వం వహించిన చంద్రముఖి కి కొనసాగింపు కథతో చంద్రముఖి 2 తెరకెక్కుతోంది. చంద్రముఖి 2000ల ప్రారంభంలో పలు భాషల్లో విడుదలైంది. అత్యంత భారీగా విడుదల కానున్న ఈ చిత్రంలో కంగన రనౌత్- రాఘవ లారెన్స్, లక్ష్మీ మీనన్, మహిమా నంబియార్, వడివేలు, రాధిక. సురేష్ మీనన్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.






## టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల గోల

ఈ మధ్య రీ-రిలీజ్‌ల గోల మరీ ఎక్కువైపోయింది. అందులోనూ టాలీవుడ్‌లో కొత్త సినిమాల రేంజ్‌లో రీ-రిలీజ్‌లు ప్లాన్ చేస్తున్నారు. ఎప్పుడో ఒకటి అయితే పర్వాలేదు. కానీ గంపగుత్తగా నెలలో రెండు, మూడు సినిమాలను రీ-రిలీజ్ చేస్తూ చిరాకు తెప్పిస్తున్నారు. పైగా కలెక్షన్‌లు రాకపోయిన ఫేక్ నెంబర్స్ చెప్పి మరీ అభిమానులకు మధ్య గొడవలు పెడుతున్నారు. ఇదంతా ఒకెత్తయితే ఈ మధ్యన రీజన్ లేకుండా హీరోల ఇమేజ్‌ను క్యాష్ చేసుకుని డిజాస్టర్ సినిమాలను కూడా రీ-రిలీజ్ చేస్తున్నారు. దాంతో హీరో ఇమేజ్ తగ్గించడమే తప్ప ఒరిగేది లేదు. హిట్టు సినిమాలనే పట్టించుకోని ప్రేక్షకులు.. ఫ్లాప్ సినిమాలను ఎలా పట్టించుకుంటారు అని కొంచెమైనా ఆలోచించకుండా సినిమాలను రీ-రిలీజ్‌లు చేస్తున్నారు. ఆరెంజ్, యోగి వంటి ఫ్లాప్ సినిమాలకు వచ్చిన రెస్పాన్స్ చూసి కొంత మంది బయ్యర్లు టీవీలో కూడా చూడడానికి ఇష్టపడని సినిమాలను రీ-రిలీజ్ అంటూ ప్రకటించేస్తున్నారు. బాలయ్య ఫ్యాన్స్ సైతం భయపడే లయన్, ఒక్క మగాడు సినిమాలను త్వరలో రీ-రిలీజ్ చేస్తున్నట్లు ట్విట్టర్ హ్యాండిల్‌లో గత కొన్ని గంటల నుంచి చర్చలు జరుగుతున్నాయి. ఇది అబద్దం అయితే బాగుండు అనుకుంటున్న బాలయ్య ఫ్యాన్స్ ఎందరో ఉన్నారు. ఎందుకంటే ఇవి మాములు డిజాస్టర్‌లు కావు. మాములుగా బాలకృష్ణ ఫ్లాప్ సినిమాలకు కూడా ఒకసారి చూడొచ్చు అనే పేరు ఉంది. కానీ ఈ రెండు సినిమాలు టీవీ కూడా చూడలేము అనే రేంజ్‌లో ఉంటాయి. కొద్దో గొప్పో లయన్‌లో రెండు, మూడు సీన్స్ అయినా బావుంటాయి. కానీ ఒక్క మగాడు మాత్రం ఏ లెక్కన చూసుకున్నా పరమ బోరింగ్ సినిమానే. నరసింహానాయుడు, సింహా, చెన్నకేవశ రెడ్డి, లెజెండ్ వంటి హిట్ సినిమాలు రీ-రిలీజ్ చేసినప్పుడు ఓ రేంజ్‌లో రెస్పాన్స్ వచ్చింది.

## ఖుషీగా వస్తోన్న రౌడీ హీరో

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం ఖుషి మూవీతో ప్రేక్షకుల ముందుకి రావడానికి రెడీ అవుతున్నారు. సెప్టెంబర్ 1న ఈ చిత్రం ఐదు భాషలలో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. లవ్, రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రాన్ని శివ నిర్వాణ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. ఇప్పటికే సాంగ్స్ , ట్రైలర్ ప్రేక్షకులని బాగా ఆకట్టుకున్నాయి. దీంతో మూవీపై మంచి పాజిటివ్ బజ్ ఉంది. కచ్చితంగా ఈ చిత్రంతో విజయ్ మరో బ్లాక్ బస్టర్ హిట్ ని తన ఖాతాలో వేసుకుంటాడని భావిస్తున్నారు. శాకుంతలం లాంటి డిజాస్టర్ ని చూసిన సమంతకి కూడా ఒక సాలిడ్ హిట్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అలాగే లైగర్ దెబ్బతో ఇబ్బంది పడిన విజయ్ కి కచ్చితంగా హిట్ కావాలి. టక్ జగదీశ్‌తో ఫస్ట్ డిజాస్టర్ ఖాతాలో వేసుకున్న శివ నిర్వాణ కూడా ఖుషితో హిట్ కొట్టి తన ఇమేజ్ కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత విజయ్, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో మూవీ రెగ్యులర్ షూటింగ్ ని స్పీడ్ అప్ చేయనున్నారు. ఇప్పటికే మూవీ షూటింగ్ స్టార్ట్ అయ్యి ఫస్ట్ షెడ్యూల్ కూడా కంప్లీట్ అయ్యింది. మూవీలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తోంది. గ్యాంగ్ స్టార్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా కథాంశం ఉంటుందంట. ఈ మధ్య గ్యాంగ్ స్టార్ కథలకి సౌత్ లో ఫుల్ డిమాండ్ ఉంది. లోకేష్ కనగరాజ్ కంప్లీట్ గా అలాంటి కథలతోనే సక్సెస్ లు అందుకుంటున్నాడు. తాజాగా వచ్చిన జైలర్ మూవీ కూడా అదే జోనర్ లో వచ్చి సూపర్ హిట్ అయ్యింది. ఇక ప్రశాంత్ నీల్ కూడా గ్యాంగ్ స్టార్ బ్యాక్ డ్రాప్ స్టోరీస్ తోనే మూవీస్ చేస్తూ పాన్ ఇండియా ఇమేజ్ తెచ్చుకున్నారు.









## వైభవంగా బ్రహ్మానందం కుమారుడి పెళ్లి

### హాజరై ఆశీర్వదించిన కెసిఆర్, ప్రముఖులు

టాలీవుడ్ హాస్యబ్రహ్మ, పద్మశ్రీ బ్రహ్మానందం రెండో కుమారుడు సిద్ధార్థ పెళ్లి శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. గచ్చిబౌలిలోని అన్వయ కన్వెన్షన్స్‌లో నిన్న రాత్రి 10.45 నిమిషాలకు ఘనంగా జరిగిన ఈ వివాహానికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్ వంటి రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వించారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు, బాలకృష్ణ, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కణ్యాన్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, హీరో శ్రీకాంత్ దంపతులు, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితర సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధవరులను ఆశీర్వదించారు. హాస్య బ్రహ్మ, తనదైన నటనతో వెయ్యికి పైగా చిత్రాల్లో భారతీయ ప్రేక్షకులకు వినోదం అందించిన నటుడు బ్రహ్మానందం.బూర వినయ్ కుమార్, పద్మజ దంపతుల పుత్రిక ఐశ్వర్య ను బ్రహ్మానందం కుమారుడు సిద్ధార్థ వివాహమాడారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరై.. నూతన దంపతులను ఆశీర్వదించారు.

# నా టికెట్ ఎప్పుడో డిక్లేర్ అయింది



**ఎమ్మెల్యే రెడ్యానాయక్**

**ముగిసిన మూడు నెలల తండాల విజిట్**

**వరంగల్ వాయిస్‌తో ఎమ్మెల్యే చిట్ చాట్**

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ లో టికెట్ నాదే.. గెలుపు నాదే. అది ఎప్పుడో డిక్లేర్ అయిపోయింది. సీఎం కేసీఆర్ అశీస్సులతో డోర్నకల్ బరిలో మరోమారు నిలుస్తున్నా..35 సంవత్సరాలుగా ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలతో గెలుస్తున్నా..అందుకు తగినట్లుగా పనులు చేస్తూ ప్రజల రుణం తీర్చుకుంటున్నా అంటూ డోర్నకల్ సీనియర్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్పష్టం చేశారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు నమ్మరన్నారు. ఈ రోజు ఆయన 71వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంతో పాటు మూడు నెలల పాటు 'తండా గ్రామాలకు ఎమ్మెల్యే' పేరిట నిర్వహించిన కార్యక్రమం ముగింపు సందర్భంగా వరంగల్ వాయిస్ తో ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిట్ చాట్ చేశారు. మే 21న మండు వేసవిలో ఈ కార్యక్రమాని ప్రారంభించి దంతాలపల్లి, నర్సింహులపేట, మరిపెడ, కురవి, డోర్నకల్ మండలాల్లో ఈ యాత్ర కోనసాగించారు. శనివారం డోర్నకల మండల కేంద్రంలో పర్యటణ ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వరంగల్ వాయిస్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది.

**విలేఖరి : ఈ యాత్ర ఉద్దేశం ఏమిటి?**

**రెడ్యా :** డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. ఈ ప్రాంత అభిద్ధికి సహకారం అందించాలంటూ సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశా. ఇందుకు స్పందించిన ఆయన రూ.200 కోట్లు స్పెషల్ గ్రాంట్ నిధులు కెటాయించారు. వాటిని అవసరమున్న ప్రాంతాల్లో ఖర్చు చేసేందుకు వీలుగా సమస్యలను తెలుసుకునేందుకు యాత్ర నిర్వహించా. పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, లింక్ రోడ్లకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టా.

**విలేఖరి : ప్రజల స్పందన ఎలా ఉంది.**

**రెడ్యా :** ఈ యాత్రలో నియోజకవర్గంలోని 1.50 లక్షల మందిని కలిసి వారి సమస్యలు విని పరిష్కరించా. ప్రతి తండాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా. గ్రామల్లో డబుల్ బెడ్రూం గురించిన ప్రజలు కోరారు. సీఎం మంజూరు చేసిన 2500 గృహాల నుంచి ప్రతి గ్రామానికి కనీసం 50 ఇండ్లు మంజురు చేస్తున్నా. రుణ మాఫీ తో రైతులు సంతోషంగా ఉన్నారు. యాత్రకు మంచి స్పందన లభించింది.

**విలేఖరి : రూ.200 కోట్లు ఎలా వినియోగిస్తారు?**

**రెడ్యా :** రాష్ట్ర మెడికల్, హెల్త్ సీఎండి చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో మరిపెడలో రూ.36 కోట్లతో 100 పడకల అసుపత్రి, పెద్ద ముప్పారంలో రూ.8 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, ఉల్లేపల్లి మోతుగడ్డ తండా వద్ద ఆకేరు వాగుపై రూ.20 కోట్లతో నూతన బ్రిడ్జికి ప్రపోజల్, 24 పనులకు లింక్ రోడ్లకు రూ.29 కోట్లు, మరో 24 లింక్ రోడ్లకు రూ.30 కోట్లు, రూ.15 కోట్లతో సీసీ రోడ్లు, కురవి గ్రామం నుంచి మొగిలిచర్ల రహదారికి రూ.10 కోట్లు, కొత్తూరు నుంచి రాంపూరం వరకు రహదారికి రూ.4 కోట్లు, కందికొండ గ్రామం నుంచి గుట్ట చూట్టు రూ.4 కోట్లతో సీసీ రోడ్డు, ఇలా సుమారు రూ.185 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. చిన్నగుడూరు మండలంలో ఈ యాత్రతో డోర్నకల్ నియోజకవర్గ యాత్ర ముగుస్తుంది.

**విలేఖరి : అక్కడక్కడ అడ్డగింపులు జరిగాయి కదా.!**

**రెడ్యా :** ప్రతి పక్ష పార్టీలకు చెందిన కొందరూ ఓ రెండు ప్రాంతాల్లో నన్ను బద్నాం చేసే పని చేశారు. సెల్ కెమెరాలో లేని పోని అంబండాల నూరిపోసి ప్రజలను ఉసుగోలిపి తప్పుదోవ పట్టించాలని చూశారు. ఈ విషయంలో సీరియస్ గా వ్యవహరించా. ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్పారు.

## తూర్పు టికెట్ పద్మశాలీలకే కేటాయించాలి

**పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును అన్ని రాజకీయ పక్షాలు పద్మశాలీలకు కేటాయించాలని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం శివనగర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీలకు చట్ట సభల్లో ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పక్షాలు పద్మశాలీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వారికే ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో అధికార బీఆర్ ఎస్ పార్టీ పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## రేపు ఉత్తమ ఫొటో గ్రాఫర్లకు సన్మానం

**రవీంద్రభారతిలో మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ప్రదానం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో హనుమకొండ జిల్లాకు చెందిన హన్స్ ఇండియా సీనియర్ ఫొటో జర్నలిస్ట్ గోకారపు శ్యాంకు 2022 సంవత్సరం రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఫొటో గ్రాఫర్లు దరఖాస్తు చేసుకోగా గోకారపు శ్యాంకు అరుదైన గౌరవం దక్కింది. అదేవిధంగా వరంగల్ జిల్లాకు చెందిన నమస్తే తెలంగాణ ఫొటోగ్రాఫర్ మెరుగు ప్రతాప్ కు 2022, 2023వ సంవత్సరానికి ప్రోత్సాహక బహుమతులు అందుకోనున్నారు. వీరు ఆదివారం (20 ఆగస్టు) హైదరాబాదులోని రవీంద్రభారతిలో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా బహుమతులను అందుకోనున్నారు.

# 57 కంపెనీలు..672 ఉద్యోగాలు

**ఇండస్ ఫౌండేషన్ అధ్వర్యంలో మెగా జాబ్ మేళా**

**హాజరైన నాలుగు వేలమంది నిరుద్యోగులు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇండస్ ఫౌండేషన్ అధ్వర్యంలో శనివారం కిషన్ పురలోని సీడీసీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగులు వేలాదిగా తరలి వచ్చారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఇండస్ ఫౌండేషన్ చైర్మెన్ ఏనుగుల రాకేష్ రెడ్డి తెలిపారు. ఎన్లైట్ క్యాడ్ ఇంజనీరింగ్, సన్స్ ఇండియా సాఫ్ వేర్ సొల్యూషన్స్, మెడ్ ప్లస్, ఐడీబీఐ, వెబ్ త్రీ రియాలిటీ, క్వెస్ కార్పోరేషన్, ఎంపవర్మెంట్ సర్వీసెస్, జాబ్ మినార్, ప్రీమియర్ హెల్త్ కేర్, శ్రీ విజయ బయో ఫర్టిలైజర్ లాంటి దిగ్గజ 57 కంపెనీలలలో ఉద్యోగాలకోసం నిర్వహించిన జాబ్ మేళాలో తక్షణమే 672 మందికి అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు సుమారు నాలుగు వేల మంది నిరుద్యోగులు తరలి వచ్చారని ఆయన వెల్లడించారు. మరో 800 కు పైగా ఉద్యోగాలకు మరో విడత ఇంటర్వ్యూ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు రాకేష్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..కొలువుల కోసం కొట్లాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంటే ఆ కళ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం టెండర్ల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం మీద లేదని ఆరోపించారు. విద్యా వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ద్వారా తెలంగాణ మరో దశాబ్ద కాలం వెనక్కి నెట్టివేయబడిందని, ఎక్కడికి అక్కడ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన రాష్ట్రంలో వైన్ షాపులు ఏర్పాటు చేయడం కోసం అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విశ్రాంత ఆచార్యులు కూరపాటి వెంకట నారాయణ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గాలి వినోద్, విశిష్ట అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే జయపాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు నరహరి వేణు గోపాల్ రెడ్డి, నాగపురి రాజమౌళి గౌడ్, రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి తాను స్వయంగా ఉన్నత చదువులు చదువుకొని, పెద్ద ఉద్యోగాలు చేసిన అనుభవంతో నిరుద్యోగ సమస్యను కేవలం రాజకీయ సమస్యగా చూడకుండా దాని పరిష్కారం చూపడం కోసం తనవంతుగా ఈ జాబ్ మేళాను నిర్వహించడం నిజంగా ప్రశంసనీయమని పలువురు కొనియాడారు.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com